

'తల్లికి వందనం' కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌కూ ఇవ్వాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం పథకం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని జేఏసి ఛైర్మన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గండికోట నాగ వెంకటేష్, ఎస్.జయచంద్ర డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రూ.25వేల కంటే తక్కువ జీతం పొందే ఉద్యోగులందరికీ అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం తల్లికి వందనం వర్తింప జేయకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారన్నారు.

మామిడి రైతుల సంక్షేమమే ధ్యేయం

దామలచెరువు మార్కెట్లో మంత్రి అచ్చెమనాయుడు



మంత్రి అచ్చెమనాయుడుకు సత్కారం

ప్రజాశక్తి రామచంద్రపురం (పాకాల)

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెమనాయుడు అన్నారు. శనివారం తిరుపతి జిల్లా పాకాల మండలం దామలచెరువు మ్యాంగో మార్కెట్‌లో మామిడి రైతులు, వ్యాపారస్తులు, ట్రేడర్లతో ముఖాముఖి నిర్వహించారు. మంత్రి అచ్చెమ నాయుడు మాట్లాడుతూ జిల్లా శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్(నాని), గురుజాల జగన్మోహన్ నాయుడు, డాక్టర్ కే మురళీమోహన్, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద్ రావులు మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోతాపురి కిలో 12 రూపాయలు మద్దతు ధర కల్పిస్తూ వ్యాపారస్తులు కిలోకు రూ. 8 రూపాయలు చెల్లిస్తే , ప్రభుత్వం నాలుగు రూపాయలు చెల్లించే విధంగా నిర్ణయం తీసుకుందన్నారు. చివరి మామిడికాయకూ మద్దతు ధర ఇస్తాన్నారు. జిల్లాలో 44 ప్రాసెసింగ్ యూనిట్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఇందులో 34 ఫ్యాక్టరీలు ప్రాసెసింగ్ ప్రారంభించాయన్నారు. వ్యాపారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు సిండికేట్ అయితే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటివరకూ 22 మెట్రిక్ టన్నుల మామిడి పంటను కొనుగోలు చేశామన్నారు. బయట ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి మామిడి పంట కొనుగోలు చేసుకునేందుకు పూర్తి అనుమతులు ఇచ్చామని, వారిని ఎవరైనా అడ్డుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఎంఎల్ఎ పులివర్తి నాని మాట్లాడుతూ జిల్లాలో మూడు ప్రాసెసింగ్ యూనిట్ల యజమానుల వల్ల మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ ఫ్యాక్టరీలపై ప్రత్యేక నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కే మురళీమోహన్ మాట్లాడుతూ దేశ చరిత్రలో పొగాకు, మిర్చి, కొబ్బరి, మామిడి పంటలకు మద్దతు ధర కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నాయుడు మాట్లాడుతూ గుజ్జు ఫ్యాక్టరీ యజమానులు ప్రాసెసింగ్ ప్రక్రియను ఆలస్యంగా ప్రారంభించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ప్రాసెసింగ్ యూనిట్లను తెరిపించాలని మంత్రిని కోరారు. చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద్ రావు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి పంట రైతులు ఎక్కువ సాగు చేస్తున్నందువల్ల దామలచెరువు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ సహకారంతో గుజ్జు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, అలాగే మ్యాంగో బోర్డును ఏర్పాటు చేసేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యానవన పంటను సాగు చేసే క్రమంలో రైతులు మామిడికి ప్రత్యామ్నాయంగా వేరే పంటలను సాగు చేయాలన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులకు మద్దతు ధర కల్పించడంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ మామిడి పంటకు ఎక్కువ క్రిమిసంహారక మందులు ఉపయోగించడం వల్ల నాణ్యమైన పంట దిగుబడి రావడంలేదని, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తే మంచి ఆహార పదార్థాలను పండించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు, డిసిసిబి అధ్యక్షులు అమాస రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు

బుల్‌డోజర్ సంస్కృతిని అరికట్టాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్షం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న తిరుపతి నగరంలో బుల్‌డోజర్ సంస్కృతిని అరికట్టాలని, వేణుగోపాల్ కాలనీ ఇళ్ల కూల్చివేతకు కారకులైన వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. వేమన విజ్ఞాన కేంద్రంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం సిపిఎం నగర కార్యదర్శి కె.వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య, సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యార్లపల్లి గోపి, చిట్టిబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరు గట్టు నగేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి పి వెంకటరత్నం, స్థానిక హక్కుల పోరాట కమిటీ కన్వీనర్ డిఎంసి భాస్కర్, వేణుగోపాల్ కాలనీ ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ జి వెంకటేష్ ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించారు. ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయకపోయినా, ఇళ్ల స్థలాలు ఇవ్వకపోయినా లక్షలాది రూపాయలు పెట్టి ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకొని ఆ ఇంటిలో కాపురం ఉంటూ పంచాయతీ ఇచ్చిన ఇంటి పన్ను, కరెంటు మీటరు, రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్స్‌తో సర్వహక్కులు కలిగి ఉన్న వీరిపై దాడి చేసి ఇల్లు కూల్చివేయడం దారుణమైన చర్యని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుపతి ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న ప్రాంతమని, ఇలాంటి బుల్డోజర్ సంస్కృతిని అరికట్టాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారన్నారు. గతనెల 26వ తేదీ అర్ధరాత్రి 300 మంది రౌడీలు పుల్లుగా మద్యం సేవించి, ఏడు జేసీబీలు, ఒక ట్రాక్టర్ తీసుకొచ్చి 80 ఇళ్లు కూల్చివేస్తే, చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు నిర్లజ్జగా గుడ్లప్పగించి చూస్తున్నారన్నారు. తిరుచానూరు సిఐకి, కలెక్టర్‌కు, ఎస్‌పికి మరుసటిరోజే ఫిర్యాదు చేసినా ఇంతవరకూ చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. కూల్చివేతకు రౌడీలను ప్రేరేపించిన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి సి రాజన్ బాబు, సి నిర్మల, అడ్వకేట్ రమణారెడ్డి, చంద్రగిరి మస్తాన్, ముని రెడ్డిలను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు ప్రభుత్వం ఆదుకుని వారికి వారి స్థలాల్లోనే ఇల్లు కట్టించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి సుబ్రహ్మణ్యం, ఎన్ మాధవ్, పి బుజ్జి, పి చిన్న, ఎం నరేంద్ర, పి రమేష్, పి మునిరాజా, సిపిఐ నాయకులు శివ, ఇళ్ల స్థలాల బాధితులు హరి, వెంకటేష్, గోపి, ఆనంద్, నాగమ్మ పాల్గొన్నారు.

టిటిడి మొండివైఖరితోనే...

300వ రోజుకు శ్రీవారిమెట్టు వ్యాపారుల నిరసన / నేడు పరిపాలనా భవనం ముందు సామూహిక దీక్ష

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



పొట్టకూటి కోసం శ్రీవారినే నమ్ముకుని కుటుంబ పోషణ చేసుకుంటున్న చిరువ్యాపారుల పట్ల టిటిడి మొండివైఖరి వల్ల వారు చేస్తున్న నిరసన కార్యక్రమం 300వ రోజుకు చేరుకుంది.. 25 ఏళ్లుగా శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీవారి మెట్టుమార్గంలో చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ 30 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారు. వీరు వ్యాపార ధోరణితో కాకుండా భక్తులకు సేవా కార్యక్రమంలా చేస్తున్నారు. అయితే ఉన్నట్లుండి ఎటువంటి నోటీసులను ఇవ్వకుండా టిటిడి వీరిని రోడ్డున పడేసింది. 'పులిని సాకుగా చూపి' ఇతరత్రా కారణాలు చెప్పకుండా వ్యాపారాలు చేసుకోవద్దంటూ టిటిడి తమ పొట్టగొట్టడాన్ని ప్రశ్నిస్తూ చిరువ్యాపారులు సిఐటియును ఆశ్రయించారు. శ్రీవారిమెట్టు చిరువ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో గత 299 రోజులుగా టిటిడి పరిపాలనా భవనం ఎదుట నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. అదే రోడ్డులో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వెళుతూనే ఉన్నా, వీరి సమస్య పరిష్కారానికి ఏమాత్రం జోక్యం చేసుకోలేదు. టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు బిఆర్ నాయుడును, టిటిడి కార్యనిర్వహణాధికారి శ్యామలరావును, టిటిడి అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్యచౌదరిని కలిసి అనేకమార్లు వారి సమస్యను విన్నవించారు. అయినా ఫలితం లేకపోయింది. టిటిడి నిర్లక్ష్య ధోరణి వల్లే తాము నిరసన కార్యక్రమాన్ని కొనసాగించాల్సి వస్తోందని, ఆదివారం నాటికి 300 రోజుకు చేరుకున్న సందర్భంగా పరిపాలనా భవనం ముందు సామూహిక దీక్ష చేయనున్నామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి వెల్లడించారు.

తిరుమల క్షేత్రం అపవిత్రం కాకుండా.....

శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రంలో మద్యం, మాంసం వినియోగం ఎప్పుడో టీటీడీ నిషేధం విధించింది. అలిపిరి వద్ద నిరంతరం తనిఖీలు ఉంటాయి. అయితే కొంతమంది దురుద్దేశపూర్వకంగా తిరుమలకు మద్యం, మాంసంను శ్రీవారి మెట్టు మార్గంలో తీసుకెళ్లడాన్ని గుర్తించిన ఇక్కడి చిరు వ్యాపారులు వారిని అడ్డుకొని టీటీడీ విజిలెన్స్ అధికారులకు పట్టించిన దాఖలాలు ఉన్నాయి. శేషాచలం అడవులలో లభించే అరుదైన ఎర్రచందనం సంపదను స్మగ్లర్లు దోచుకుని వెళుతుండగా వారిని గుర్తించి, వారి జాడలను టీటీడీ అధికారులకు, ఇటు టాస్క్ ఫోర్స్ అధికారులకు ఇక్కడి చిరు వ్యాపారస్తులు చేరవేసిన సంఘటనలు ఉన్నాయి. ఇలా తిరుమల పవిత్రతకు, శేషాచలం అడవుల పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా చిరు వ్యాపారస్తులు అంకితభావంతో పనిచేస్తున్నారు.

మాకు శాశ్వత పరిష్కారం చూపండి : లోకనాథం, సంఘం కార్యదర్శి



ఎన్నో ఏళ్లుగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటూ మా కుటుంబాలను పోషించుకుని పిల్లలను చదివించుకుంటున్నాము. ఉన్నట్టుండి టిటిడి అధికారులు తీసుకున్న నిర్ణయంతో రోడ్డున పడ్డాము. మాకు గుర్తింపు కార్డులు ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలి.

మా 30 కుటుంబాలను టీటీడీ ఆదుకోవాలి : చిట్టిబాబు, అధ్యక్షులు



శ్రీవారి మెట్టు మార్గంలో టీటీడీ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ మెట్లపై శ్రీవారి భక్తులకు అవసరమైన పానీయాలను, పండ్లను అమ్ముకుని జీవిస్తున్నాము. ఇప్పటికైనా టిటిడి అధికారులు మా 30 కుటుంబాలను ఆదుకోవాలి.

జీవనాధారాన్ని కోల్పోయాం యుగంధర్, కోశాధికారి



శ్రీవారి మెట్ల మార్గాన్ని నమ్ముకుని ఎన్నో ఏళ్లగా ఇక్కడ వ్యాపారం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నాం. వన్యమృగాల వలన జరిగిన ఘటనకు తమను బాధింప చేయడం సమంజసం కాదు. ఇప్పటికైనా టిటిడి ఉన్నతాధికారులు మా పట్ల మానవతా దక్పథంతో స్పందించి న్యాయం చేయాలి.

హామీలను నెరవేరుస్తాం : మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉందని, సూపర్‌సిక్స్ హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తోందని పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం రామాపురం డంపింగ్ యార్డును గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్త నిల్వలను, ఆర్థిక అవకతవకలతో పది లక్షల కోట్ల రూపాయల అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లిందన్నారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని, ఏడాదిలో రాష్ట్రంలో ఉన్న 85 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేస్తామన్నారు. చెత్తను క్లియర్ చేయడానికి అనేక కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. ఇప్పటివరకూ 45 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామన్నారు. తిరుపతిలో జిగ్మా కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. వాళ్ళు రోజుకు 900 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారన్నారు. అయితే రోజుకు 2,700 టన్నులు క్లియర్ చేయాల్సి ఉందన్నారు. ఏవైతే మున్సిపాలిటీలు రోజువారీగా క్లియర్ చేయాల్సిన లెగసీ కన్నా తక్కువ చేస్తున్నారో, వాటిని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నామన్నారు. పవర్ కనెక్షన్ లేదని కంపెనీవారు చెబుతున్నారని చెప్పగా, నాలుగైదు రోజుల్లో కనెక్షన్ ఇస్తామని ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలు కోరుకునేది స్వచ్ఛమైన తాగునీరు, రోజువారీ చెత్త తొలగించడం, టాయిలెట్లు నుంచి వచ్చే సీవరేజ్ వాటర్‌ను క్లియర్‌చేయడం, వర్షాలు వస్తే నీరు బయటకు పోయేలా చూడటం అన్నారు. సూపర్‌సిక్స్‌లో భాగంగా తల్లికి వందనాన్ని తల్లుల ఖాతాలో 15వేల వంతున జమ చేశామన్నారు. రానున్న కాలంలో మరో 70 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ గోమతి పాల్గొన్నారు

తిరుపతి ఖ్యాతి పెంచేలా 'హోంస్టే'లు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్



'అతిథి' దేవుడితో సమానమనిపూర్వీకులు చెప్పిన నానుడిని తిరుపతి ప్రజలు నిజం చేయాలని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. శనివారం తిరుపతి మంగళం రోడ్డులో డాక్టర్ సయ్యద్ సుమయ్య ఏర్పాటుచేసిన హిల్ సైడ్ హెవన్ హోమ్ స్టే ని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. డాలర్స్ దివాకర్ రెడ్డి కి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనార్థం దేశ నలుమూలల నుంచి కాకుండా దేశ విదేశాల నుంచి యాత్రికులు, భక్తులు తిరుపతికి విచ్చేస్తున్నారని తెలియజేశారు. వారందరికీ మంచి ఆతిథ్యం ఇవ్వడం మన బాధ్యత అని పేర్కొన్నారు. శుచి శుభ్రతతో కూడిన ఆహారం, గౌరవ మర్యాదలతో కూడిన ఆతిథ్యం ఇచ్చినప్పుడే తిరుపతి నగరానికి మరింత ఖ్యాతి చేకూరుతుందని అన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా : డాక్టర్ హరిప్రసాద్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కషి చేస్తామని ఏ.పి.హాండీ క్రాఫ్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పి. హరిప్రసాద్, ఏ.పి.అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ పూకా విజయ కుమార్, ఏ.పి. యాదవ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అయిన జి. నరసింహ యాదవ్ హామీ ఇచ్చారు.స్థానిక యల్ ఐ సి రోడ్ లోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం లో శనివారం ఉదయం నగర శాఖ అధ్యక్షుడు కె .ఆర్.శంకర్ ఆధ్వర్యంలో సంఘం నెలవారీ సమావేశం జరిగింది. విశ్రాంతి ఉద్యోగులు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సి. వెంకటేశ్వర్లు శెట్టి మాట్లాడుతూ ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్ దాఖలు చేయడానికి ట్రెజరీ నుండి ఫార్మ్ 16 ,పొందాలని, సంఘం భవనం లో చార్టెడ్ అకౌంటెంట్ ఒకరు అందుబాటులో ఉంటారని తెలిపారు . ఈ కార్య క్రమంలో కోశాధికారి మునిక్రిష్ణయ్య, వైస్ ప్రెసిడెంట్ టీ రమణ, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టీ .సిద్ధయ్య పాల్గొన్నారు.



'యోగా' దినచర్యలో భాగం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇందిరా మైదానం ఇండోర్ మల్టీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికష్ణ, కార్పొరేటర్ నరసింహాచారి పాల్గొని యోగా చేశారు. ఈ వారంలోనే సెలబ్రిటీస్ అందరితో తిరుపతి పట్టణంలో 5వేల మందితో యోగా ఆచరిస్తామనానరు. యోగాంధ్ర లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్ , తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ పాల్గొన్నారు.

పైసల కోసం పరిధి పెంచాల్సిందే..నా..!

ప్రజాదృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి నగరపాలిక సంస్థ ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోంది. దీని నుంచి బయటపడాలంటే పరిధి విస్తరించడమే ప్రధాన మార్గమని అధికారులు భావిస్తున్నారు. అందుకు తగ్గట్టు చర్యలు ముమ్మరం చేశారు. మూడు రోజుల క్రితం తిరుపతిలో నిర్వహించిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశంలోనూ ఈ మేరకు నిర్ణయం చేయడం గమనార్హం.

తిరుపతి కార్పొరేషన్ నగర అభివృద్ధికి కృషి చేయాల్సిన సంస్థ. 1886 ఏప్రిల్1 తేదిన పురపాలక సంఘంగా ఆవిర్భవించింది. 1962 అక్టోబరు 1న రెండో తరగతి పురపాలక సంఘంగా, 1965 జనవరి 12న మొదటి తరగతి పురపాలక సంఘంగా, 1970 ఫిబ్రవరి 13న ప్రత్యేక గ్రేడ్, 1998 అక్టోబరు 7న ఎంపిక గ్రేడ్‌గా, 2007 మార్చి 2వ తేది నగర పాలక సంస్థగా తిరుపతి రూపాంతరం చెందింది. మొదటి పురపాలక సంఘంగా ఉన్నప్పుడు తిరుపతి విస్తర్ణం 169 కిమీ (6.14 చ.మై) ఉండేది. నగరపాలక సంస్థగా ఏర్పడిన తర్వాత 27.44 కి,మీ (10.59 చ.మై) వరకు విస్తరించింది. తిమ్మినాయుడు పాలెం, శెట్టిపల్లి పంచాయతీలను సైతం కార్పొరేషన్లలో విలీనం చేశారు. ప్రస్తుతం తిరుపతి నగరంలో 50 వార్డులు ఉన్నాయి. 50 మంది కార్పొరేటర్లు ఆ యా వార్డుల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం 4 లక్షలకు పైగానే నగర జనాభా ఉన్నారు. అక్షరాస్యత రేటు 87.55 శాతంగా ఉంది. ప్రస్తుతం నగరంలో రెండు లక్షల మందికిపైగా మురికివాడల్లో నివశించే పేదవారే. ఎక్కువ మంది రోజువారీ కూలీలు, ఉద్యోగకూలీలు, కాలానుగుణ కార్మికులుగా జీవితాన్ని గడుపుతున్నారు. ప్రస్తుతం నగరంలో 69 పేద స్థావరాలు, అందులో 42 మురికివాడలు, 27 పేద స్థావరాల ప్రాంతాలు ఉన్నాయి. కార్పొరేషన్‌కు వచ్చే ప్రదాన ఆదాయం ట్యాక్సులే. ఇప్పటికే హౌస్ ట్యాక్సులు (ఇంటిపన్నులు) విపరీతంగా పెంచడంతో నగరంలో నివశించే సామాన్య, మధ్యతరగతి ప్రజలు తమ సంపాదనలో సగభాగం ఇంటి పన్నులకే సరిపోతుందని వాపోతున్నారు. ఇంత చేసిన కార్పొరేషన్‌కు తగినంత ఆదాయం లేకపోవడం ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోంది. దీని నుంచి కార్పొరేషన్‌ను బయట పడేయాలంటే కార్పొరేషన్ పరిధిని మరింత పెంచాలని భావిస్తున్నారు. తిరుపతి రూరల్ ప్రాంతాల్లోని కొన్ని పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేసేందుకు అంచనా వేస్తున్నారు. పరిధి పెరిగినంత మాత్రాన పెద్దగా ఆదాయం పెరగకపోవచ్చు. గ్రామీణ మండలంలోని పంచాయతీలలో అధిక బాగంగా కార్మికులు, రైతులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలే ఉన్నారు. విస్తరణ పెరిగితే గ్రామీణప్రజల వద్ద కూడా వేలకు వేలు ట్యాక్స్ రూపంలో ముక్కుపిండి వసూళ్లు చేయన్నారు. 16 సంవత్సరాల తర్వాత, రాష్ట్రం విడిపోయిన మరో 11 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి సారి తిరుపతిలో ఈ నెల 10న ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇదులో కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు విస్తరించడమే మార్గమని నిర్ణయించడం గమనార్హం. నిత్యం లక్షమందికి పైగా వచ్చే శ్రీవారి భక్తులకు తిరుపతిలోనే పలు సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇక్కడే టిటిడి పరిపాలన వ్యవస్థ, పలు సత్రాలు, అతిథిగృహాలు, కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఉన్నా.. వాటికి టిటిడి తిరుపతి కార్పొరేషన్‌కు ఎలాంటి ట్యాక్స్ చెల్లించడం లేదు. భక్తులు ముడుపుల ద్వారా వచ్చే సొమ్ములో కొంత బాగంగా తిరుపతి అభివృద్ధికి కేటాయిస్తే కార్పొరేషన్‌కు ఇబ్బందులు తొలుగుతాయి. ఆదిశగా చర్యలు ఉండవు. స్మార్ట్‌సిటి ప్రాజెక్టుల్లో భాగంగా కాకినాడ, విశాఖపట్టణంతో పాటు తిరుపతిని కూడా స్మార్ట్ సిటి కింద ఎంపిక చేశారు. స్మార్ట్‌సిటి పనులను పూర్తి చేసేందుకు కేంద్రం 2025, మార్చి 31గా గడువు పెట్టింది. గడిచిన మూడు ఆర్థిక సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం సేర్ 50శాతాన్ని విడుదల చేయలేదు. కేంద్రం విడుదల చేయాలన్సిన 2 ఆర్థిక సంవత్సరాల నిధులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. పాలకులు దీన్నిపై దృష్టి పెట్టి, కేంద్రం వద్ద నిధులు విడుదల చేయించి, రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా విడుదల చేస్తే స్మార్ట్‌సిటి ప్రాజెక్టులైన 14 ప్రాజెక్టు పనులు పూర్తవుతాయి. మరో పక్క టిటిడి నుంచి నిధులు ఇప్పిస్తే కార్పొరేషన్‌కు తిరుగుండదు. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలని, అధికారులు అందుకు తీవ్రంగా కృషి చేసి, నగర పాలక సంస్థను ఆర్థిక ఇబ్బదుల నుంచి గట్టెక్కిస్తాకరని ఆశిద్దాం...!

బాక్సింగ్ క్రీడాకారుడికి శాప్ ఛైర్మన్ అభినందన



ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు వై.ముఖేష్ సాయి, శాప్ ఛైర్మన్ రవి నాయుడుని శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖేష్ సాయి మాటాడుతూ ఇటీవల జరిగిన 7వ యూత్ మెన్ అండ్ ఉమెన్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్, రికార్డ్ ఓపెన్ టాలెంట్ హంట్ బాక్సింగ్ ప్రోగ్రామ్ జూనియర్స్ విభాగంలో ఏపీ తరుపున తలపడి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు క్రీడాకారుడని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ప్రోత్సహించారు.

రాసాని నవల 'వొలికలబీడు' ఆవిష్కరణ



ప్రజాశక్తి - క్యాంపస్ : సుప్రసిద్ధ రచయిత డా. విఆర్ రాసాని కాటికాపరుల గురించి రాసిన "వొలికలబీడు" నవలను ప్రసిద్ధ అనువాదకురాలు "మర్ ఘట్" పేరుతో అనువదించారు. ఈ నవలను హైదరాబాద్, రవీంద్రభారతిలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, దిగంబర కవి నిఖిలేశ్వర్, హిందీ సాహితీవేత్తలు శుక్లా, అహిల్యామిశ్రా, అనువాదకురాలు డా.వసంత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దిగంబర కవి నిఖిలేశ్వర్ మాట్లాడుతూ ఈ నవలలో ప్రజల సాధారణ జీవితాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారని రచయితను కొనియాడారు. పుట్టినప్పుడు వట్టి చేతులతో పుట్టే మనిషి తిరిగి వట్టి చేతులతోనే పోతాడనీ, కులాలకు మతాలకు అతీతంగా ఆ మనిషికి చివరి వీడ్కోలు పలికే కాటికాపరుల జీవితాలను అద్భుతంగా చిత్రించిన నవల ఇదనీ అభినందించారు. తెలంగాణా సాహిత్యపరిషత్ అధ్వర్యంలో ఈ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచయిత వి. వెంకట రామయ్య (రాసాని)ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు, సాహితీ వేత్తలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో శ్రీవారి దర్శనం

ప్రజాశక్తి - తిరుమల: వేసవి రద్దీ నేపథ్యంలో తిరుమలలో భక్తుల తాకిడి మే నెల 15 వ తారీఖునుండి విపరీతంగా పెరిగింది. శుక్రవారం సాధారణంగా, అభిషేక సేవ ఉన్న కారణంగా కేవలం 60 నుండి 65 వేల మంది భక్తులు మాత్రమే శ్రీవారిని దర్శించుకుంటారు. అయితే ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణలో వివిధ టీటీడీ విభాగాల సిబ్బంది సమన్వయంతో ఈ ఏడాది మే, జూన్ మాసాలలో శుక్రవారాలలో దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు అదనంగా దర్శన భాగ్యం కల్పించారు. ఒక సారి దర్శన గణాంకాలు పరిశీలిస్తే శుక్రవారాలైన మే 23న 74,374 మంది, మే 30న 71,721 మంది, జూన్ 6న 72,174 మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించారు. జూన్ 13న రికార్డు స్థాయిలో 75,096 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం.

శాప్ ఛైర్మన్‌ను కలిసిన శాప్ డైరెక్టర్ రజని



ప్రజాశక్తి - క్యాంపస్ : శాప్ డైరెక్టర్‌గా నియమితులైన ఒలింపియన్ ఇ.రజనీ తిరుపతి శాప్ ఛైర్మన్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవి నాయుడుని శనివారం మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్, శాప్ ఛైర్మన్ రవినాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెకు శాప్ ఛైర్మన్ అభినందనలు తెలిపారు.

విమాన ప్రమాద మృతులకు నివాళి




ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గాయత్రి బ్రాహ్మణ సంఘ గౌరవ అధ్యక్షుడు ఆలూరి రామకృష్ణ, తిరుపతి బ్రాహ్మణ సంఘాల సేవాసమితి అధికార ప్రతినిధి బాలాజీ శర్మల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అలహాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి శాంతి కోసం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అరవ బాలాజీ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు రూరల్ టీడీపీ అధ్యక్షుడు అరవ బాలాజీ జన్మదినం వేడుకలు పుత్తూరు రూరల్ మాజీ ఎంపీపీ, చిత్తూరు ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉమా శంకర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



ప్రజాశక్తి - పుత్తూరు: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 7.00 గంటలకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించారు.

వ్యవసాయం కుదేలు

- రైతులు సర్వం కోల్పోయారు
- గిట్టుబాటు ధర లేక ఆవేదన
- ఆదుకోని ప్రభుత్వం
- వ్యవసాయ భూములు బీడు



ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు : ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయ రంగం కుదేలైందని చిన్నగొట్టిగల్లు మండల వైసిపి అధ్యక్షుడు సింహాల మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చిన్న గొట్టిగల్లులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినా, కనీస మద్దతు ధర కంటే తక్కువ రైతులకు చెల్లించడంతో రైతులు సర్వం కోల్పోయారన్నారు. వరి, మిరప, టమోటో, మామిడి, దోస, కర్బూజ, బొప్పాయి .. ఏ పంట తీసుకున్నా రైతన్నకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి కనిపిస్తోందని తెలిపారు. అదే ఏడాది క్రితం వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల పరిస్థితి బాగుండేదని, ఒక్క సంవత్సరంలో అది దిగజారింది అని చెప్పడానికి నిదర్శనం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక పోవడమే అన్నారు.

రైతు భరోసా లేదు..

గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కింద ఇచ్చిన పెట్టుబడి సాయం చంద్రబాబు వచ్చిన తర్వాత ఆగిపోయిందన్నారు. చంద్రబాబు ఎన్నికల హామీలలో కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా, మరో రూ.20 వేలు ఇస్తానని చెప్పి, గత ఏడాది మొత్తం ఇవ్వకుండా గడిపేశాడని ఎద్దేవా చేశారు.

ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీకి మంగళం

వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయంలో ఏ సీజన్లో జరిగిన నష్టాన్ని ఆ సీజన్ ముగిసే నాటికి ఇచ్చే సాంప్రదాయం ఉండేది. ఈరోజు ఆ ప్రక్రియను గాలికి వదిలేసిన పరిస్థితుల మధ్య వ్యవసాయం జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులకు పంట వేసిన తర్వాత, పంట నష్టపోతారన్న భయం లేకుండా, ప్రతి పంటకు రైతులకు ఉచితంగా పంటల బీమా చేసి, ప్రతి ఎకరాను ఈ క్రాప్ చేసి, ఆర్బీకేల ద్వారా ఉచిత పంటల బీమా అమలు చేస్తే, చంద్రబాబు ప్రభుత్వం ఆ ఉచిత పంటల బీమా పథకాన్ని ఎత్తివేసిన పరిస్థితి మనం చూస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రయత్నాలు ప్రభుత్వం చేయక పోతే రైతులు పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందన్నారు.



చిన్నగొట్టిగల్లు మండల వైసిపి అధ్యక్షుడు సింహాల మోహన్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి




ప్రజాశక్తి - గూడూరు టౌన్ : అంగన్వాడీలు గత ప్రభుత్వంలో 42 రోజులు తమ కోర్కెల సాధనకై సుదీర్ఘంగా పోరాటం చేయడం జరిగిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నా ఇంతవరకు పట్టించుకోవడంలేదని సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి జిల్లా, గూడూరు సిఐటియు కార్యాలయంలో జరిగిన అంగన్వాడీల ద్వితీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఈనెల 16వ తేదీ తిరుపతి కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే జూలై 9వ తేదీ జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను కూడా జయప్రదం చేయాలని అంగన్వాడీ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీల జిల్లా అధ్యక్షురాలు బి.పద్మలీల, ప్రధాన కార్యదర్శి యస్.వాణిశ్రీ, కోశాధికారి రాజేశ్వరమ్మ, గూడూరు రూరల్ అంగన్వాడీల అధ్యక్షులు ఏ.ఇంద్రావతి, కార్యదర్శి బి.ఎస్ ప్రభావతి, కోశాధికారి రాజేశ్వరమ్మ, సెక్టార్ లీడర్లు, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్, సి.ఐ.టి.యు నాయకులు పాల్గొన్నారు.

9న జాతీయ సమ్మెను జయప్రదం చేయండి



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా యావత్ కార్మిక వర్గం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 23వ జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం గూడూరు పట్టణంలోని సి.ఐ.టి.యు కార్యాలయంలో జరిగిన గూడూరు పట్టణ సి.ఐ.టి.యు మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సంపద సృష్టికి యజమానులే మూలమని- శ్రమశక్తిని అవహేళన చేయడం కార్మిక ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చులకన భావానికి నిదర్శనమన్నారు. అనంతరం గూడూరు పట్టణ సి.ఐ.టి.యు నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్య నిర్వాహక అధ్యక్షులుగా పుట్టా శంకరయ్య, అధ్యక్షులుగా పామంజి మణి, ప్రధాన కార్యదర్శిగా బి.వి.రమణయ్య, కోశాధికారిగా ధారా. కోటేశ్వరరావు, మొత్తం 19 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, ఆశ, అంగన్వాడి, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆటో, మున్సిపల్ కార్మిక సంఘం, వీ.ఆర్.ఏ. సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

తెలుగు గంగ జీరో పాయింట్ పరిశీలన



ప్రజాశక్తి - నాగలాపురం: తమిళనాడు రాజధాని చెన్నైకి తెలుగు గంగ కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారికే దక్కుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. శనివారం తమిళనాడు ఊత్తుకోట సమీపంలో ఉన్న తెలుగు గంగ జీరో పాయింట్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్ ఎం.ఎల్.ఎన్ వరప్రసాద్, ఈఈ రత్నా రెడ్డి, తమిళనాడు ఇరిగేషన్ డీఈ మహేంద్రాన్‌లు పరిశీలించారు. కాలువ ద్వారా ప్రవహించే నీరు, కాలువ పటిష్టతల గురించి చీఫ్ ఇంజనీర్ వర ప్రసాద్ అక్కడే ఉన్న తెలుగు గంగ ఈఈ రత్న రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సంపూర్ణ ఆరోగ్యంకోసం యోగా ఉత్తమ మార్గమని పుత్తూరు పురపాలక సంస్థ కమిషనర్ మంజునాథ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం పురపాలక సంఘం మార్కెట్ యార్డ్ ప్రక్కన, వై.యస్.ఆర్. తుడా మునిసిపల్ పార్క్, వార్డు సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన వేదికలపై యోగా కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్ నాయుడు అధికారులతో, ఉపాధ్యాయులతో యోగాసనాలు చేయించారు. మండలంలోని తహశీల్దార్ శ్రీదేవి, పరిపాలన అధికారి వెంకటరత్నమ్మ, విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, మునిసుబ్రహ్మణ్యంలతో కలిసి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ, వెలుగు, ఎంపీడీవో, రెవెన్యూ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయులు దాసు విద్యార్థులు, ఉపాధ్యాయులతో యోగాసనాలు చేయించారు.




అడి గోపుల వెంకటరత్నం ప్రతిభా పురస్కారం



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి, యశోద నగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో శనివారం అడి గోపుల వెంకటరత్నం ప్రతిభా పురస్కారం సభ ఘనంగా నిర్వహించారు. అడి గోపుల ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కుటుంబ సభ్యులు ఈ అవార్డుల ప్రదానం ఏర్పాటు చేశారు. సాహిత్యం రంగంలో విశేష కృషి చేసిన రావేల సాంబశివరావు, సాహితీ పరిశోధకులు జి. రమేష్ బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విచ్చేశారు. యస్వీయు వీసి ప్రొ. అప్పారావు, ద్రావిడ యూనివర్సిటీ మాజీ వీసి సత్యనారాయణ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అడి గోపులవారు రాసిన 'అక్షరాలు మొలకెత్తుతూనే ఉంటాయి' పుస్తక ఆవిష్కరణ జరిగింది. ప్రొ. వెంకటేశ్వర్లు పుస్తక సమీక్ష చేశారు. అడిగోపుల సాహిత్యం నేటి సమాజానికి చాలా అవసరమని యస్వీయు వీసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారపు నాగార్జున, సాకం నాగరాజు, బీరం సుందరరావు, ప్రొ. మురళి, మల్లేశ్వరరావు, సాహిత్య ప్రముఖులు పాల్గొన్నారు.

జలవనరుల శాఖ సర్కిల్ ఏఈఈల సంఘ అధ్యక్షుడిగా ముని శంకర్



ప్రజాశక్తి - రామచంద్రపురం : తిరుపతి జలవనరుల శాఖ టిజిపి అండ్ జిఎన్ఎస్ఎస్ సర్కిల్ సహాయ కార్య నిర్వహణ అధికారుల కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శనివారం తిరుపతి జల వనరుల శాఖ కార్యాలయంలో ఎలక్షన్స్ ఆఫీసర్‌గా మదన్ మోహన్ గౌడ్, కన్వీనర్లుగా చందా రెడ్డి సురేష్‌లు వ్యవహరించారు. వీరి ఆధ్వర్యంలో ప్రెసిడెంట్‌గా ముని శంకర్, ఏఈఈ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా గురు శేఖర్, వైస్ ప్రెసిడెంట్లుగా పెంచలయ్య, డమరక, జనరల్ సెక్రటరీగా మురళి కృష్ణా రెడ్డి, కోశాధికారిగా గిరీష్, జాయింట్ సెక్రటరీలుగా సలోమి, ప్రశాంత్, మురళి, రవిశంకర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు సహ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జలవనరుల శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ప్రపంచ రక్తదాతల దినోత్సవం



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నుండి ప్రపంచ రక్త దానం దినోత్సవం సందర్భంగా వైద్యులు , బ్లడ్ బ్యాంక్స్ సిబ్బంది పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమని, రక్త దానం చేయడం వల్ల ఇంకొక ప్రాణం కాపాడవచ్చు అన్నారు.

ప్రజాశక్తి - తిరుమల: ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో భక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభారాణి, హెడ్ నర్స్ సావిత్రి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఆపదలో అనేకసార్లు రక్తదానం చేసి ఆర్తుల ప్రాణాలు కాపాడటంలో తన వంతు పాత్ర పోషించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు కోగిల మునిచందును ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఏరియా ఆసుపత్రి సిబ్బంది శనివారం ఘనంగా సత్కరించారు.

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా బిఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు రక్తదానం నిర్వహించారు. తిరుపతి రూరల్ తాటితోపు వద్దనున్న బిఎస్ఆర్ డిగ్రీ కాలేజ్‌లో ఎన్సిసి సహకారంతో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ విద్యాసంస్థల గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ శేషారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల మరో వ్యక్తికి ప్రాణదానం చేసిన వారమవుతామన్నారు.

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు, సిద్దా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా శనివారం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి వారి అధ్యర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. రక్త దానం చేసిన వారికి అభినందన పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ అశోక్ రాజు, ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: శ్రీసిటీ నిర్వహించిన రక్తదాన శిబిరం రాష్ట్రంలో అత్యుత్తమ రక్తదాన శిబిరాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖచే ఉత్తమ పురస్కారం అందుకుంది. గుంటూరులోని భారతీయ విద్యా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ అవార్డును ప్రదానం చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఇసుజు మోటార్స్ ఇండియా, యాక్సెలెంట్ ఫార్మా సైన్స్ ప్రతినిధులు అవార్డును స్వీకరించారు. రెడ్ క్రాస్ అవార్డు పట్ల శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం



ప్రజాశక్తి - నాగలాపురం: నాగలాపురం మండలం, సురుటుపల్లిలో వెలిసిన శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతిరోజు జరుగు నిత్య అన్నదానానికి శ్రీకాళహస్తికి చెందిన రాజేశ్వరి, సుధాకర్ రెడ్డి దంపతులు లక్ష రూపాయల విరాళం ఆలయ కార్యనిర్వహణాధికారి లతకు శనివారం అందించారు. వీరిని ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు.

క్రైం న్యూస్

చికిత్స పొందుతూ ప్రశాంత్ మృతి



ప్రశాంత్ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : కళ్లెదుటే స్నేహితుడుని పోగొట్టుకున్న బాధలో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన కోగిల ప్రశాంత్(25) శనివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. తిరుపతి స్విమ్స్‌లో దాదాపు రెండు రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు తుది శ్వాస విడిచాడు. ఈ నెల 12వ తేదీన తొట్టంబేడు మండలంలోని చిన్న సింగమాల వద్ద తెలుగుగంగ కాలువలో ఈత కొట్టేందుకు వెళ్ళిన శ్రీకాళహస్తి రూరల్ మండలం చుక్కలనిడిగల్లు గ్రామానికి చెందిన యువకుల్లో పెరిమిడి మురళీ కృష్ణ(19) గల్లంతైన సంగతి తెలిసిందే. అయితే కళ్లెదుటే స్నేహితున్ని కోల్పోవడంతో మనస్థాపానికి గురైన కోగిల ప్రశాంత్ అదే రోజు సాయంత్రం తన స్వగ్రామానికి సమీపంలోని స్వర్ణముఖి నదిలోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ప్రశాంత్ పరిస్థితి విషమంగా ఉండడంతో బంధువులు తిరుపతి స్విమ్స్‌కు తీసుకెళ్లి చికిత్స అందించారు. గంగ కాలువలో గల్లంతైన మురళీ కృష్ణ శుక్రవారం కల్లిపూడి సమీపంలో శవమై తేలగా, శనివారం తెల్లవారుజామున స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న ప్రశాంత్ తుది శ్వాస విడిచాడు. కోగిల మధు, ఎల్లమ్మల రెండో కుమారుడైన ప్రశాంత్‌కు పెళ్లి చేసేందుకు పెద్దలు సన్నాహాల్లో ఉన్నారు. ప్రశాంత్ మృతిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఆదిత్య బిర్లా గ్రూప్ అఫ్ కంపెనీ ఛైర్మన్, పద్మభూషణం డాక్టర్ కుమార్ మంగళం బిర్లా పుట్టినరోజు సందర్భంగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు అన్నదానం చేశారు. స్థానిక గాంధీరోడ్‌లో ఆ సంస్థ కార్యాలయం వద్ద కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పిసి రాయల్ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కుమార్ మంగళం బిర్లా వ్యాపార రంగంలో రాణించి, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని తమ సంస్థ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. అనంతరం సుమారు వెయ్యి మందికి పైగా పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ సభ్యులు బండి మధుసూదన్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో..

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఓంశ్రీ సాయిరాం వృద్ధాశ్రమంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దాతలుగా మెడనూరు సురేష్ రెడ్డి, శాంతి దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి నెల రెండోవ శనివారం క్రమం తప్పకుండా వృద్ధాశ్రమంలో తమ సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, కరిముల్లా, ప్రభాకర్, కె.ఆర్.ఎం, పెంచలయ్య , యశ్వంత్, విజయ్, మునిప్రసాద్ , కృష్ణారెడ్డి , కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత భార్యకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం, అడవి కండ్రిగకు చెందిన సీనియర్ టిడిపి నేత గజేంద్ర భార్య అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం హాస్పిటల్‌కు చేరుకొని బాధితురాలిని పరామర్శించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఇలంగో రెడ్డి తదితరులున్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నాగలాపురం: శ్రీ అంకాల పరమేశ్వరి కొలుపు పురస్కరించుకొని ఆదివారం మండలంలోని జానికాపురంలో శ్రీ అంకాల పరమేశ్వరి దేవాలయ ఆవరణలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగు ఉచిత వైద్య శిబిరమును నాగలాపురం ప్రముఖ డాక్టర్ రామచంద్ర చేతుల మీదగా ప్రారంభించినట్లు గ్రామ పెద్దలు ప్రతాప్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


ప్రజాశక్తి -ఏర్పేడు : మండలంలోని యండి పుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో నారాయణాద్రి హాస్పిటల్స్ సౌజన్యంతో ఆదివారం ఉదయం 10 గంటలకు ఉచితవైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్ ఈసిజి తదితర పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పుత్తేరిలో శనివారం గ్రామ సర్పంచి రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని తెలిపారు. ఈ శిబిరంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి, శుకబ్రహ్మాశ్రమం, భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి ద్వారా కంటి పరీక్షలను వైద్యులు దొరస్వామి నిర్వహించారని తెలిపారు.

పరుశురామేశ్వర స్వామి సన్నిధిలో దేవాదాయ శాఖ కమిషనర్



ప్రజాశక్తి -ఏర్పేడు : గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి సేవలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారికి లయాధికారులు స్వాగతం పలుకి, స్వామి అమ్మవార్ల దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి పి.రామకృష్ణారెడ్డి, తనిఖీ అధికారి పనిరాజసైన, ఈవో రామచంద్ర రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వంశీకృష్ణ శర్మ, ఆలయ అర్చకులు యోగేంద్ర పవన్ కుమార్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడి రథోత్సవం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఊంజల్ సేవ అనంతరం రాత్రి స్వామివారు అశ్వవాహనంపై భక్తులను ఆశీర్వదించనున్నారు. 15న చక్రస్నానం, ధ్వజావరోహణం, చక్రస్నానం, మాడవీధి ఉత్సవం జరుగనున్నాయి. ఆరోజుతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ రోజు వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి విద్యారంగం

ప్రతి అక్షరం-ప్రజలపక్షం

ప్రత్యేక సంచిక

ఆదివారం 15 జూన్ 2025 16 పేజీలు

ఎడివిటి ఫీచర్ - తిరుపతి

15.06.2025 ఆదివారం

బాలబాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి
అధునాతన కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం
రిజర్వేషన్‌కై ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి

ప్రగతిబాటన ...'పసుపులేటి'



ప్రజాశక్తి - కోట

తీర ప్రాంత గ్రామాల నుండి కళాశాలకు విచ్చేసిన విద్యార్థులను ప్రగతి బాటలో నడిపిస్తున్న శ్రీ ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ పసుపులేటి కిషోర్ అని చెప్పవచ్చు. గత కొన్ని సంవత్సరాల నుండి తీర ప్రాంత గ్రామాల నుండి పాఠశాల, కళాశాలలో చేరిన విద్యార్థినీవిద్యార్థులకు విద్యతో తో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక, సత్ప్రవర్తన, తదితర అన్ని రంగాల్లో నైపుణ్యత కలిగే విధంగా తీర్చిదిద్దడానికి పసుపులేటి కిషోర్ నిరంతరం కషి చేయడంలో ముందుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో కోట పట్టణంలో శ్రీ ప్రగతి విద్యాసంస్థల్లో భాగంగా మొదటగా పాఠశాలను నిర్మించి మరెంతో మంది విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడంలో మంచి పేరును సంపాదించుకున్న పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు శ్రీ ప్రగతి విద్యాసంస్థల్లో చేరడానికి ఆసక్తిని కనబరుస్తున్నారు. అంతేకాకుండా కళాశాలనూ నిర్మించారు. శ్రీ ప్రగతి కళాశాలలో ప్రత్యేకత ఏమిటంటే కరస్పాండెంట్ పసుపులేటి. కిషోర్ ప్రతి విద్యార్థిపై నిఘా పెట్టి విద్యార్థుల్లో లోపాలు ఉన్న ఎడల అలాంటి విద్యార్థులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ అందజేసి ఆ విద్యార్థులు సత్ప్రవర్తనలో మార్పు తీసుకుని వచ్చే ప్రక్రియను కొనసాగిస్తున్నారు. శ్రీ ప్రగతి విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులుగా ఉన్నవారికి తరచుగా మీటింగ్ లు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థి యొక్క స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి తమ దష్టికి తీసుకురావాలని చెప్పుండేవారు. ప్రతి విద్యార్థికి విద్యా, సామర్థ్యాలు పెంపొందించడానికి ప్రత్యేకమైన కాంపిటేటివ్ పోటీలను నిర్వహించడమే కాకుండా పలు రకాల సాంస్కృతిక పోటీలు,క్రీడా పోటీలు, డ్రాయింగ్, వ్యాసరచన,తదితర



ప్రజాశక్తి- తిరుపతి సిటి: ప్రస్తుత పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించడంలో రిషి భరద్వాజ్ జూనియర్ కళాశాల నిరంతరం కృషి చేస్తోందని ఆ విద్యాసంస్థల చైర్మన్ టిసివి.కుమార్ తెలిపారు. తిరుచానూరులోని అలిమేలుమంగ నగర్‌లో ఉన్న రిషి భరద్వాజ్ జూనియర్ కళాశాల ప్రాంగాణంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ సుమారు 3 దశాబ్దాలకు పైగా విద్యారంగంలో అనుభవం గడించామన్నారు. గతంలో ప్రకాశం రోడ్డులో ఉన్న ఈ విద్యాసంస్థను ప్రస్తుతం తిరుచానూరులోని అలిమేలుమంగ నగర్‌లో సొంత భవనంలోకి మార్పు చేశామన్నారు. ప్రతి ఏడాది తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, తమ సంస్థ ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థులు, తల్లిదండ్రులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 96763 93109, 99492 88275 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.



విద్యాసంస్థల చైర్మన్ టిసివి.కుమార్

ప్రత్యేకతలు...

- సాధారణ విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలను సాధిస్తూ, 32 సంవత్సరాలుగా తల్లిదండ్రులు, విద్యార్థుల మన్ననలను పొందుతోంది.
- చైర్మన్ టిసివి కుమార్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఒత్తిడిలేని విద్యాబోధన.
- సిఏ క్వాలిఫైడ్ అధ్యాపకులచే సీఏ ఫౌండేషన్ కోర్సుకు శిక్షణ.
- ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోట్నీ, జూవాలజీ లాబ్స్‌లో క్రమంగా అధ్యాపకులచే శిక్షణ.
- ప్రతి రోజు, వారాంతపు పరీక్షలను నిర్వహించడం.
- మార్కుల వివరాలు తల్లిదండ్రులకు సెల్‌ఫోన్ ద్వారా తెలుపుతూ, వివిధ పోటీ పరీక్షలకు తగిన విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయడం.
- ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణ. వెనుకబడిన విద్యార్థులకు స్టడీ అవర్స్‌తో శిక్షణ.
- విద్యార్థుల మానసిక ఒత్తిడిని అధికమించేందుకు మెడిటేషన్ క్లాసులు.
- ఉన్నత విద్యపై అవగాహన సదస్సులు.
- ప్రశాంతమైన వాతావరణంలో స్టడీ అవర్స్.



కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా

సాయిజ్యోతి హైస్కూల్


ప్రజాశక్తి- తిరుపతి సిటి: కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఎస్ఎంఆర్ వారి సాయిజ్యోతి హైస్కూల్‌లో విద్యాబోధన అందిస్తున్నట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ కుంట్రపాకం సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు. స్థానిక తిరుచానూరు రేణిగుంటరోడ్డు వద్దనున్న ఆ స్కూల్ ప్రాంగాణంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ 31 సంవత్సరాల క్రితం స్థాపించిన మా విద్యాస్థంలు అంచెలంచెలుగా ఎదుగుతూ వేలాది మంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించేందుకు తోడ్పడిందన్నారు. తమ వద్ద చదువుకున్న సుమారు 25 మంది విద్యార్థులు విదేశాల్లో ఉన్నతస్థానంలో స్థిరపడ్డారని తెలిపారు. గత 29 సంవత్సరాల్లో తమ వద్ద చదువుకున్నవారిలో 700 మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, 20 మంది డాక్టర్లు, 10 మంది చార్టర్డ్ అకౌంటెంట్స్‌గా స్థిరపడ్డారని పేర్కొన్నారు. ఒక ఇళ్లు నిర్మించడానికి ఎంత గట్టి పునాది అవసరమో అలాగే విద్యలో కూడా అలాంటి పునాది వేయగల సత్తా, సమర్థత ఎస్ఎంఆర్ వారి సాయిజ్యోతి హైస్కూల్‌కే సాధ్యమని తమ వద్ద చదువుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు రావడం ఆత్మసంతృప్తిని అందించిందన్నారు. విద్యాసంస్థను స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తాము తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారు, తిరుమల వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మరో 19 సంవ్సరాలు నడిపి, స్వర్ణోత్సవం జరుపుకోవలనే ఉద్దేశంతో ముందుకెళ్లుతున్నామని అన్నారు. 2025 ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు పి.మునిహేమంత్ 568/600, వి దీపిక 531,జనార్ధన్ 529, ఆర్ నిత్యశ్రీ 524, వి.కీర్తన521, ఏ.మంజునాథ్ 503 మార్కులతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారు. పదవ తరగతి ఫలితాలలో 24 సార్లు తిరుచానూరు టౌన్ నెంబర్ వన్ చేసుకున్న ఏకైక విద్యాసంస్థ మా ఎస్ఎంఆర్ స్కూల్ అని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9849944952 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.



ప్రత్యేకతలు....

- ప్రశాంత వాతావరణంలో సువిశాలమైన భవనం.
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన.
- తక్కువ ఫీజుతో కార్పొరేట్‌స్థాయి విద్య.
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన.
- విద్యార్థుల ప్రగతిని ప్రతినెలా తల్లిదండ్రులకు తెలియజేసి ప్రత్యేక శిక్షణ.
- స్పోకెన్ ఇంగ్లీషులో విద్యార్థులు పట్టు సాధించేందుకు ప్రత్యేక క్లాసులు.
- పాఠ్యాంశాల్లో వెనుకబడ్డ విద్యార్థుపై ప్రత్యేక శ్రద్ధ.





నీట్ ఫలితాలలో..

అశ్వమేధ విజయ దుందుభి



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు అబ్బుల్ ఇష్రత్, గోవర్ధన

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: స్థానిక ఎంఆర్ పల్లి సర్కిల్‌లో గల అశ్వమేధ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు నీట్ ఫలితాల్లో అద్భుతంగా రాణించినట్లు డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, గోవర్ధన తెలిపారు. అత్యధిక ఫలితాలు సాధించిన వివిధ కేటగిరిలు విద్యార్థులు అభినవ్ రామ్ 591,అభిషేక్ 560, శ్రేయ 556, హెచ్.వీణ 537, ఏజే.సిమ్రాన్ 536, హరీశ్వర్ 535, జి.మాధురి 522, ముఖేష్ రెడ్డి 518, ఎన్‌జె.స్వప్న 509, డి.రోషన్ 507 మార్కులను సాధించారు. 102 మంది విద్యార్థులకు గాను 500 మార్కులు పైగా పది మంది విద్యార్థులు సాధించారు. 460 మార్కులకు పైగా 23 మంది విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించి అర్హతను సంపాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ప్రిన్సిపాల్స్ సుమతి, రామయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

'నలంద'లో సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అతి సాధారణ విద్యార్థులతో అనితర సాధ్యామైన ఫలితాలను సాధించడం నలంద హైస్కూల్ ప్రత్యేకత అని ఆ స్కూల్ డైరెక్టర్స్ ఓబుల వెంకట రమణారెడ్డి, ఓబుల్ ఆనందరెడ్డి తెలిపారు. స్థానిక కొత్తపల్లి వద్దనున్న నలందమార్గ్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో 'ప్రజాశక్తి'తో వారు మాట్లాడుతూ ఏడు కొండలవాని చెంత 35 సంవత్సరాలుగా విద్యాసేవలో నిరంతరం కొనగసాతున్నామని తెలిపారు. 2023 విద్యాసంవత్సరం నుంచి 6 నుంచి 9 తరగతి వరకు నీట్, ఐఐటి పౌండేషన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఎస్ఎస్‌సి 2025 పదో తరగతి పబ్లిక్ ఫరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు కె.జోష్ణ 581/600, పి.చతురారెడ్డి 575, ప్రణతి 562, జి.స్నేహ 557, సి.తేజేశ్వరిరెడ్డి 552, కె.డింపుప్రియా 550 మార్కులతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారు. సి.కవిత 543, ఎస్.ఆసీఫ్ 543, ఎం.గురుసాయి 529, కె.దేవి 527, ఏ.లక్ష్మీప్రదీప్ 524, డి.రెడ్డి భవిత 521, కె.తేజకృష్ణ 515, ఏ.శ్రేయాస్ 503, బి.అజయ్‌కుమార్ 502 మార్కులు సాధించారని, తమ విద్యార్థులు 14 మంది 500కు పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆడ్మిషన్లు జరుగుతున్నాయి సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 94407 93247, 94909 07045 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.



ప్రత్యేకతలు....

- **24 గంటలు సిసి కెమెరాల పర్యవేక్షణ.**
- **డే, కమ్ రెసిడెన్షియల్.**
- **విశాలమైన ప్రాంతం, ఆహ్లాదకరమైన వాతావరణం.**
- **బాలబాలికలకు ప్రత్యేకంగా హాస్టల్ వసతి.**

కార్పొరేట్ ధీటుగా మదర్ అకాడమీ స్కూల్

తండ్రి అడుగు జాడల్లోనే తనయుడు



ప్రజాశక్తి-వెంకటగిరి: ఉత్తీర్ణతలో కార్పొరేట్ ధీటుగా మధర్ ఆకాడమి స్కూల్‌ను ప్రతి ఏటా తన సత్తా చాటుతుంది. మదర్ అకాడమీ పాఠశాలను నిర్వహించడంలో తండ్రి తోట రమేష్ అడుగుజాడల్లోనే సాగుతూ విద్యార్థులు, తల్లిదండ్రులను మనన్నలను చూరగొట్టున్నారని ఆ పాఠశాల కరస్పాడెంట్ తోట బాబి. వెంకటగిరిలో ఉత్తమమైన విద్యను అందించడంతోపాటు వెంకటగిరి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల తప్ప ప్రైవేటు విద్యాసంస్థలు లేని రోజుల్లో మంచి విద్యను అందించే విధానాన్ని తోట రమేష్ బాబు మదర్ అకాడమీ స్కూల్ ప్రారంభించడం జరిగింది. ఆ నాటి నుండి నేటికి 27 సంవత్సరాలుగా వస్తున్న గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు విద్యతోపాటు, హాస్టల్ వసతులను కల్పించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు పెరిగే విధంగా తీర్చిదిద్దుతున్నారు. నాణ్యమైన విద్యతోపాటు నేటి సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పోటీతత్వాన్ని పెంపొందించే విధంగా అధ్యాపకులను నియమించి తద్వారా జనరల్ నాలెడ్జ్, క్రీడలు, శారీరక దృఢత్వానికి వ్యాయామం ఆటల పోటీలను నిర్వహించేవారు. ఈ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు తరగతులు ఉన్న విద్యార్థి విద్యార్థులు ప్రతి క్లాస్‌కి అధిక సంఖ్యలో లేకుండా పరిమితమైన విద్యార్థి విద్యార్థులతో తరగతి గదులు అత్యాధునికంగా ఆహ్లాదకరంగా ఈ పాఠశాల ఉండడంతో చదువులో పోటీతత్వం మంచి మార్కులు సాధించడానికి అనుకూలంగా ఉంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. పాఠశాల ఆవరణలోనే ఆటస్థలం అన్ని మౌలిక పరిస్థితులు కాంపౌండ్ లోపలే ఉండడం వెంకటగిరిలో ఏ పాఠశాలకు లేనంత విధంగా మదర అకాడమీ ప్రత్యేకత సంతరించుకుంది. అనుభవరం కలిగిన ఉపాధ్యాయులతో ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టులలో ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు బోధించడం మంచి మార్కులు సాధించడానికి కృషి చేస్తున్నారు. ఫీజులు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ పాఠశాలను నడుపుతున్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బడిమాల నాగయ్య కళాశాల

ప్రజాశక్తి- వెంకటగిరి

ఇంటర్ ఫలితాల్లో బడిమాల నాగయ్య కళాశాల మరోసారి పై చేయి సాధించారు. 30 ఎళ్ల నుండి తన సత్తాను చాటుకుంటూ వెంకటగిరి జూనియర్ కళాశాల అంటే బడిమాల నాగయ్య కళాశాల అనే పేరును నిలబెట్టుకుంటూ తనదైన ప్రత్యేకతను నిలబెట్టుకుంటున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఈ కళాశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రత్యేక స్థానం ఉంది. గత 10ఎళ్ల నుండి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ తల్లిదండ్రుల ఆదరాభివమానాలను చూరగొంటున్నారు. కరస్పాడెంట్ శేఖర్ తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళడంలో అనునిత్యం శ్రమిస్తూ విద్యారంగంలో తనదైనశైలిలో ర్యాంకులను తెచ్చిపెడుతున్నారు. ఎన్నో కళాశాలలు తన పోటీగా వచ్చిన వెంకటగిరి విద్యార్థుల తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా 100శాతం ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయ బృందం అను నిత్యం కష్టపడుతున్నట్లు తెలియజేశారు.

పోటీ ఏదైనా 'నారాయణ'దే విజయం

సీబీఎస్ఈ, టెక్నో, ఒలింపియాడ్ కోర్సులు





ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పోటీ పరీక్షలు ఏవైనా తమదే అఖండ విజయం అంటూ శ్రీకాళహస్తి పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిరూపిస్తోంది. విద్యార్థులకు అందిస్తున్న సీబీఎస్ఈ, టెక్నో, ఒలింపియాడ్ కోర్సులు నారాయణ విద్యార్థులను పోటీ పరీక్షల్లో రాటుదేలేలా చేస్తున్నాయి. గత ఐదేళ్ల పది ఫలితాలను చూస్తే నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు అందరూ 500కు పైగా మార్కులు సాధించిన వారే ఉండటం నారాయణ విజయాలకు ప్రతీక. ఈ ఏడాది (2024-25) విడుదలైన పదో తరగతి ఫలితాల్లో సైతం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాస్థాయిలో రెండో స్థానం సాధించింది. ఆ పాఠశాలకు చెందిన ప్రణతి అనే విద్యార్థి 596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచింది. మొత్తంగా 51మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51మంది 525 మార్కుల సగటుతో ఉత్తీర్ణత సాధించడం ఇందుకు ఉదాహరణ.

ప్రత్యేక కోర్సులతో సత్ఫలితాలు

నారాయణలో నర్సరీ నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు అందిస్తున్న ప్రత్యేక కోర్సుల ద్వారా సత్ఫలితాలను సాధిస్తున్నారు. ఈ-కిడ్స్, ఈ-చాంప్స్, ఈ-టెక్నో, ఒలింపియాడ్ కోర్సులు నారాయణ లో ప్రత్యేక కోర్సులు. సీబీఎస్ఈ సిలబస్ ను ఆరో తరగతి నుంచి అమల చేస్తుండటం ఇక్కడి ప్రత్యేకత. జాతీయస్థాయిలో నిర్వహించే ఒలింపియాడ్ పరీక్షల్లో నారాయణ విద్యార్థులే అగ్రగామిగా నిలుస్తున్నారు. తాము నర్సరీ స్థాయి పిల్లల నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు అందిస్తున్న సజనాత్మక, గుణాత్మక విద్య వల్లనే మరే విద్యాసంస్థకు అందనంత దూరంలో విజయాలు సాధిస్తున్నట్లు డీజిఎం కొండలరావు, ఏజీఎం శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్యలు తెలిపారు. నారాయణ శ్రీకాళహస్తి బ్రాంచిలో ఇప్పటికే అడ్మిషన్లు పూర్తయ్యాయనీ, ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు సెల్: 81798 80306 నంబర్ ను సంప్రదించాల్సిందిగా కోరారు.



మౌళిక వసతుల్లో అగ్రగామి

విద్యలోనే కాకుండా, మౌళిక వసతుల్లోనూ నారాయణ ఇంగ్లీష్ మీడియం టెక్నో స్కూల్ అగ్రగామిగా నిలుస్తోంది. విశాలవంతమైన తరగతిగదుల్లో, ఫైర్ సేఫ్టీ ఉన్న అధునాతన భవనంలో విద్యార్థులకు చదువులు చెప్తున్నారు. సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో విలాసవంతమైన పాఠశాల భవనం, క్రీడామైదానం నారాయణకు ఉన్నాయి. 2012 సంవత్సరంలో ప్రారంభమైన నారాయణ అనతి కాలంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో అగ్రగామి కార్పొరేట్ స్కూల్ గా పేరుగాంచింది. ప్రస్తుతం బస్సు సౌకర్యం ఉండగా, త్వరలో వసతి సౌకర్యాన్ని కూడా కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య తెలిపారు.

చదువు ప్రాముఖ్యత

చదువు లేని వాడు వింత పశువు,
చదువుకున్న వాడు విద్వాంసుడు.
చదువు వల్ల జ్ఞానం పెరుగుతుంది,
సమాజంలో గౌరవం లభిస్తుంది.
అక్షరాలు నేర్చుకుంటే, ప్రపంచమంతా
మన చేతుల్లో ఉంటుంది.

విద్యార్థులకు సూచనలు


చదువును నిర్లక్ష్యం చేయవద్దు, ప్రతిరోజూ
చదవండి.
గురువులను గౌరవించండి, వారి
మాటలు వినండి.
పుస్తకాలు చదవండి, కొత్త విషయాలు
తెలుసుకోండి.

చదువు గొప్పతనం

చదువు సంస్కృతిని, సంప్రదాయాలను
కాపాడుతుంది.
చదువుతోనే అభివృద్ధి సాధ్యం, దేశం
ముందుకు వెళ్తుంది.
విద్యతోనే మానవత్వం వికసిస్తుంది.



అత్యుత్తమ బోధనే 'ప్రియదర్శి'ని లక్ష్యం



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ప్రియదర్శిని విద్యాసంస్థలో చదువుకునే విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించడమే తమ ధ్యేయమని, పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తున్నట్లు స్కూల్ డైరెక్టర్ అనురాధ తెలిపారు. స్థానిక అశోక్‌నగర్‌లోని స్కూల్ ప్రాంగణంలో ప్రజాశక్తితో ఆమె మాట్లాడుతూ 38 సంవత్సరాల క్రితం స్కూల్‌ను స్థాపించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి టెక్నాలజీకి అనుగుణంగా విద్యాబోధనలు అందిస్తున్నట్లు తెలిపారు. శబ్దకాలుష్యానికి దూరంగా, ట్రాఫిక్ సమస్యలు లేకుండా పిల్లలను నిర్భయంగా స్కూల్‌కు పంపేలా అనుకూలమైన ప్రదేశంలో స్కూల్ ఉందని పేర్కొన్నారు. శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస.. అవుతుందని చెప్పిన గాంధీ సూక్తిని అనునిత్యం పాటిస్తున్నట్లు చెప్పారు. అకుంఠిత దీక్ష కలిగిన ఉపాధ్యాయ బృందం, అపార అనుభవం కలిగిన యాజమాన్యంలతో ప్రియదర్శిని స్కూల్ నగరంలో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుందన్నారు.

దశాబ్దాల తరబడి ఉత్తమ ఫలితాలను సాధిస్తూ, సమాజానికి క్రమశిక్షణ కలిగిన యువతను అందిస్తున్నట్లు తెలిపారు. చదువంటే స్కూల్‌కు వెళ్లడం, పాఠాలు వినడం, ఇంటికెళ్లి హోంవర్క్ చేయడం లాంటి మూసపద్ధతిలో కాకుండా, ఓ వినూత్నరీతిలో, సైంటిఫిక్ మెథడ్‌లో విద్యార్థుల విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు తమిళ్ పాఠాలను కూడా బోధించనునట్లు తెలిపారు. దీని వలన ఇతర రాష్ట్రాల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగ అవకాశాలు పొందటానికి వీలుంటుందని తెలిపారు. గత 38 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు కట్టుదిట్టమైన విద్యాబోధన అందిస్తున్నందనే ఇది సాధ్యమైందన్నారు. ప్రతి వ్యక్తి పరిపూర్ణమైన వ్యక్తిగా ఎదగాలంటే విద్యాభ్యాసం అవశ్యం అన్నారు. విద్య వల్ల మనిషికి వికాసం, వివేకం, వినోదం, జిజ్ఞాస పెంపొందుతాయి. ప్రస్తుత సమాజంలో ఉన్నత విలువలతో కూడిన విద్యను తమ పిల్లలకు అందించాలన్న ఆకాంక్ష ప్రతి తల్లిదండ్రుల్లో ఉంటుందన్నారు. ఆధునిక యుగానికి అనుగుణంగా, అందరికి ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక పరిజ్ఞానం గల విద్యను అందించాలనే సదుద్దేశంతో ఆవిర్భవించిన విద్యాసంస్థ ప్రియదర్శిని హైస్కూల్ ఇంగ్లీషు, తమిళ మీడియం అన్నారు.

2025 పది పరీక్షా ఫలితాల్లో రికార్డు స్థాయిలో వందకు వంద ఫలితాలు వచ్చాయని తెలిపారు. 2025 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఆర్.రాగసియా 572/600, వి.వినిత 546, జి.జోషిక 535, పి.చరణ్ 514, ఆర్.సంతోష్ 495, ఎన్.చరణ్ 480, ఎన్.సమీక్ష 440, ఎ.బెనిలా 431, తిరుమల్ తేజెష్ 418, ఎస్.అశ్విక 406, ఎల్.హర్ష 371, పి.పద్మిని 333 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారన్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయి. వివరాలకు 9966052499 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.



ప్రత్యేకతలు....

- తిరుపతిలో తమిళభాష బోధిస్తున్న ఏకైక ప్రైవేటు స్కూలు.
- రాజపురస్కార అవార్డు, ప్రతిభ అవార్డులు అందుకున్న సంస్థ.
- చదువులో వెనుకబడి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.
- 8వ తరగతి నుంచి ఎంసెట్ ఐఐటి స్థాయిలో విద్యాబోధన.
- ప్రతి రోజు బోధించిన పాఠ్యాంశాలు ఆరోజే ప్రణాళికబద్ధంగా నేర్పించి పరీక్ష నిర్వహించడం.
- ప్రతి ఏడాది పదిలో వంద శాతం ఉత్తీర్ణత.
- టైం టేబుల్ ప్రకారం సంబంధిత పట్టికల ఉపాధ్యాయులు పర్యవేక్షణల్లో స్టడీ అవర్స్ నిర్వహించడం.
- విద్యార్థులకు సామాజిక, సాంఘిక, సాంస్కృతిక పరిజ్ఞానం కోసం పర్యటనలు, విజ్ఞాన యాత్రల నిర్వహణ.
- సొంత భవనం, విశాలమైన తరగతి గదులు, అర్హత అనుభవం, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులు.
- అన్ని వసతులున్న ప్రయోగశాల, విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీయడం.

ఉత్తమ ఫలితాల సాధనకు

శ్రీవిజ్ఞాన్ హైస్కూల్



పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీవిజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు శ్రీవిజ్ఞాన హైస్కూల్ ఉత్తమమని ఆ స్కూల్ కరస్పాండెంట్ ఏ.జనార్ధన్ నాయుడు తెలిపారు. స్థానిక ఎస్‌టివి నగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ శ్రీవిజ్ఞాన్ హైస్కూల్ భవ్యమైన భవిష్యత్తుకు ప్రత్యేక్ష సాక్ష్యమని, అందుకు ఎస్ఎస్‌సి 2025 పబ్లిక్ పరీక్షల్లో మా విద్యార్థులు సాధించిన ఫలితాలకే నిదర్శనమన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు ఎస్.రజియాభాను 553/600, కె.హన్విత 525, వి.రిషితాకృష్ణ 518, కె.రాకేష్ 510, డి.యువన్ 505, ఆర్.రామచంద్రన్ 505, జె.భవ్యశ్రీ 481, కె.లోహిత్ 431, డి.యుగేష్ 426, సి.రిషివర్ధన్ 413, ఎం.డింపుల్ 412, ఎన్.జగన్ 408 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన ప్రాంగాణంలో, అహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అన్ని విధాలుగా అనుకూలమైన ప్రదేశంలో స్కూల్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థి స్థాయి ఏదైనా విశిష్ట ఫలితం మా శ్రీవిజ్ఞాన లక్ష్యమన్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని, వివరాలకు 94419 50036, 77803 85006 ఫోన్ నెంబరును సంప్రదించాలన్నారు.



శ్రీవిజ్ఞాన హైస్కూల్ కరస్పాండెంట్ ఏ.జనార్ధన్ నాయుడు

ప్రత్యేకతలు

- విశేష అనుభవం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులచే బోధన.
- విద్యార్థులకు ఒత్తిడిలేని విద్య.
- ఉచిత స్టడీ అవర్స్ నిర్వహణ.
- మినరల్ వాటర్ సౌకర్యం.
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.
- లీడ్ ప్రోగ్రామ్ ద్వారా ఆధునాతన విద్యాబోధన.
- విశాలమైన తరగతి గదులు.
- స్మార్ట్ టీవీ ద్వారా ఆడియో, వీడియో లెసన్స్.
- యాక్టివిటి ఆధారిత బోధన.
- ఇంటి వాతావరణాన్ని కలిగిన హాస్టల్ సౌకర్యం కలదు.
- ఆధునాతన పరికరాలు కలిగిన సైన్స్ ల్యాబ్.
- కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం.
- అత్యుత్తమ ఫలితాల సాధన.



ఈ ఏడాది కాలంలో ప్రతి నియోజకవర్గంలో ఉద్యోగ మేళాలు

- **స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ఉద్యోగాల కల్పన**
- **ప్రతి మూడు నెలలకు ఓసారి ఉద్యోగ మేళాలు**
- **ప్రజాశక్తితో ఏపీఎస్ ఎస్డిసి అధికారి లోకనాథం**

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో తిరుపతి జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా నిరుద్యోగుల్లో స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రత్యేక కార్యచరణతో పనిచేస్తున్నామని జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి లోకనాథం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన సెంటర్స్ ద్వారా ప్రతి నియోజకవర్గంలో ఉద్యోగ మేళాలను నిర్వహించి ఔత్సాహిక వ్యక్తులకు తగిన స్కిల్ డెవలప్మెంట్‌పై శిక్షణ ఇచ్చి వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.

విద్యతో పాటు నైపుణ్యాన్ని పెంచుటకు..

ఈ పోటీ ప్రపంచంలో యువతకు విద్యతో పాటుగా అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవసరమైన శిక్షణ అవసరమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థను నెలకొల్పడం జరిగిందని, దీని ద్వారా వివిధ రూపాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక స్కిల్ హబ్, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక స్కిల్ కళాశాలను ప్రారంభించడం జరిగిందని లోకనాథం తెలిపారు. ఈ రెండింటి ద్వారా నిరుద్యోగ యువతకు ఆధునిక సాంకేతికపరమైన శిక్షణలను ప్రధానమంత్రి కౌశల్ వికాస్ పథకం, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని, సుమారు 1260 మందికి శిక్షణ పూర్తి చేయగా 903 మందికి ఉద్యోగ అవకాశాలు ఇప్పటికే కల్పించామన్నారు.

పీఎం విశ్వకర్మ యోజన..

చేతి వత్తులను శిక్షణ ద్వారా మరింతగా బలోపేతం చేసి వారికి ఆధునిక పనిముట్లు, రుణ సదుపాయాలను భారత ప్రభుత్వం పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 చేతి వృత్తులు (వడ్రంగి, దర్జీ, శిల్పకారులు, చర్మకారులు, తాపీ కార్మికులు, క్షురకులు, రజకులు మొదలైన వృత్తులు) నిర్వహించే వారికి జిల్లాలో ఇప్పటివరకు 10,760 మందికి శిక్షణ పూర్తి చేసామన్నారు.

మెగా జాబ్ మేళాలు..

సీఎం లక్ష్య సాధన మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 పది సూత్రాలలో ఉద్యోగాల కల్పన ఒక సూత్రం అయినందున ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి మేగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నమన్నారు. గత సెప్టెంబర్ -2024 నుంచి మే నెల 2025 వరకు 4,280 మందికి ఉద్యోగ అవకాశాలను ప్రైవేట్ సంస్థలలో కల్పించామన్నారు.

ప్రతి నియోజకవర్గంలో..

ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఉద్యోగ మేళాకు సంబంధించి ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరిపి, నిరుద్యోగులకు కల్పించబడే ఉపాధి అవకాశాలు, శిక్షణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తు సమాచారంతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. తదుపరి ఆ నియోజకవర్గంలో ఉద్యోగ మేళాను నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లను చేసుకొని నిరుద్యోగులకు సమాచారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్స్ అండ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్స్..

జిల్లాలోని విద్యార్థులకు రానున్న రోజుల్లో మంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విద్యాసంస్థలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్స్, డెసాల్ట్ సిస్టమ్స్, చీఫ్ మినిస్టర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్లను స్థాపించి స్థానికంగా ఉన్న యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాలలో, డిగ్రీ అండ్ పీజీ కళాశాలల్లో బేసిక్ టెక్నాలజీ నుండి అడ్వాన్స్ టెక్నాలజీలపై సుమారు 10,999 మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ ఉచిత శిక్షణ అనంతరం 10,994 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. సుమారు 850 మంది విద్యార్థిని, విద్యార్థులకి వివిధ మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పొందారు. రాబోయే విద్యా సంవత్సరం ఈ ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్స్ ద్వారా ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్, ఏఐ ఫండమెంటల్స్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, కమ్యూనికేషన్ స్కిల్స్ , డ్రోన్ టెక్నాలజీ, ట్యాలి, జియస్టి వంటి వాటిపై ఉచిత శిక్షణలు ఇవ్వటానికి ప్రణాళిక సిద్ధం చేశారుజ

స్కిల్ సెన్సెస్..

రానున్న రోజుల్లో మరింత మందికి ఉద్యోగ, వ్యాపార అభివద్ధికి సంబంధించి వారి మెలకువలను గుర్తించడం, మెరుగుపరచడానికి స్కిల్ సెన్సెస్ ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికి సర్వే నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. గత ఏడాది అక్టోబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సర్వే నిర్వహించడానికి సమావేశాన్ని కూడా నిర్వహించారు.

పీఎం ఇంటర్నషిప్..

పీఎం ఇంటర్నషిప్ ప్రోగ్రామ్ ద్వారా యువతకు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమలలో ఇంటర్నషిప్ అవకాశాలను కల్పించాం. టాప్-500 కంపెనీల్లో కోటి మందికి నైపుణ్యాలు కల్పించేందుకు ఈ స్కీమ్ ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం రూ.800 కోట్ల ఖర్చుతో ప్రారంభించడం జరిగింది. పీఎం ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంకు జిల్లాలోని 3,351 మంది యువతీ యువకులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

సంకల్ప్ పథకం..

సంకల్ప్ పథకంలో బాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో, డిఆర్డిఏ, మెప్మా వారి సహకారంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులు నిర్వహించాం. సంకల్ప్ పథకంలో బాగంగా ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న వ్యాపార అవకాశాలపై ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, మార్కెట్ మెలకువలు, నిర్వహణ శక్తి సామర్థ్యం, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపారంలో పాటించవలసిన నియమ, నిబంధనలు, ఉత్పత్తి సామర్థ్యం, సేల్స్, మార్కెటింగ్‌పై పూర్తి సమాచారాన్ని తెలియజేశాం.

నిరుద్యోగ యువతీ యువకులకు..

తిరుపతి జిల్లా పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలపై ప్రముఖ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగింది. జేఎస్ఎస్, న్యాక్, ఎస్వియు రూసాలో బ్యుటీషియన్, టైలరింగ్, ఆర్య వర్క్స్, జ్యూట్ బ్యాగ్స్, టెక్స్ టైల్ ప్రింటింగ్, డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ వంటి వాటిపై 270 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను ప్రదానం చేసి ఉపాధి అవకాశాలను



జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి లోకనాథం

చూపించడం జరిగింది.

ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ కామర్స్ ద్వారా..

ఓఎన్డిసి ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చి సంకల్ప్ పథకంలో భాగంగా నెట్వర్క్ డిజిటల్ కామర్స్‌పై ఉచిత అవగాహన సదస్సులు నిర్వహించాం. ఈ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ..

అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ సంయుక్తంగా 60 మంది ఉత్సాహవంతులైన మహిళలకు 'జనరేట్ యువర్ బిజినెస్', 'స్టార్ట్ యువర్ బిజినెస్' వంటి కార్యక్రమాలను 8 రోజులపాటు నిర్వహించాం.

స్కిల్ ఇంటర్నేషనల్ జర్మన్ నర్సింగ్ ప్రోగ్రాం..

స్కిల్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ ద్వారా ప్రత్యేకంగా 6 నెలలు పాటు నర్సింగ్ ప్రోగ్రాం, జర్మన్ లాంగ్వేజ్ శిక్షణ ఇచ్చి వారిని జర్మనీకి పంపించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఇందులో 20 మంది స్థానిక స్విమ్స్ నర్సింగ్ కళాశాలలో శిక్షణ పొందుతున్నారు.

నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీం..

ఈ పథకం ద్వారా మన జిల్లాలో వివిధ రకాలైన ప్రముఖ ఇండస్ట్రీలో ఇంటెన్షిప్ చేయడానికి అర్హత కలిగినటువంటి 210 మందిని రిజిస్ట్రేషన్ చేయించి వారిని ప్రముఖ ఇండస్ట్రీస్‌కి మ్యాప్ చేయడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి లోకనాథం ప్రజాశక్తికి వివరించారు.

రాయలసీమలోనే అగ్రగామి 'సీకాం'





ప్రజాశక్తి-తిరుపతి సిటి: కామర్స్ విద్యాబోధనలో రాయలసీమలోనే అగ్రగామి సీకాం విద్యాసంస్థలని ఆ సంస్థ డైరెక్టర్లు ప్రణీత్ స్వరూప్, టి.తేజ స్వరూప్ తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్ రోడ్డులోని న్యూమారుతి నగర్‌లోని సీకాం విద్యాసంస్థల ప్రాంగణంలో 'ప్రజాశక్తి'తో వారు మాట్లాడారు.

సీకాం పేరు వాస్తవానికి సంక్షిప్త రూపం, 'శ్రీనివాస ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామర్స్. 44 సంవత్సరాల క్రితం ఇది ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్‌తో ప్రారంభమైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి, కలికిరిలో మా రెండు శాఖలతో ప్రబలంగా ఉంది. వివిధ రకాల అకడమిక్ ప్రొఫెషనల్ కోర్సులను అందిస్తోంది. ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్, అండర్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలను పొందుతున్నారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సురేంద్రనాథ రెడ్డి, సుప్రసిద్ధ విద్యావేత్త, చురుకైన సామాజిక సేవకుడు, క్రీడలను ఎప్పుడూ ప్రోత్సహించేవారు, అనుసరించేవారు, ఎప్పుడూ అలసిపోని పరోపకారి. తన పేరుకు వ్యతిరేకంగా వరుస డిగ్రీలను కలిగి ఉన్న డాక్టర్ రెడ్డి, వచ్చిన ప్రతి కోర్సులో ప్రావీణ్యం సంపాదించాడు, ఎల్లప్పుడూ కష్టపడి పనిచేసే వ్యక్తి, అతని పేరు విజయానికి పర్యాయపదంగా ఉంటుంది. డాక్టర్ రెడ్డి సీకాంను స్థాపించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుండి వచ్చినా అందరికీ అందుబాటులో విద్య ఉండేలా చేయడంలో ఒక ప్రత్యేకమైన, అంకితభావంతో కూడిన అంతర్దష్టితో వ్యవహరిస్తారు. జూనియర్, డిగ్రీ, పిజి కోర్సులను అందరికి అందుబాటులో ఉంచాం. బికామ్ (కంప్యూటర్స్), బిసిఏ (డేటా సైన్స్), బిసిఏ (ఏ1), బిఎస్‌సి (ఆల్ గ్రూప్స్), బిబిఏ, ఎంకామ్ కోర్సుల్లో బోధన అందిస్తున్నాం. నాక్ అక్రిడేట్ కల్గిన విద్యాసంస్థ సీకాం. ఇప్పటి వరకు మా విద్యాసంస్థల్లో చదవిన సుమారు 30వేల మంది విద్యార్థులు వివిద రంగాల్లో ఉన్నత స్థానంలో ఉన్నారు. చదువుతో పాటు స్పోర్ట్స్ ఇతరత్రా రంగాల్లో సైతం నైపుణ్యం గడింప చేయడంలో మాదే పై చేయి అన్నారు. ప్రసిద్ధిగాంచిన పరిశోధనశాలలో శిక్షణ పొందే అనుమతి లభించింది. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయి. వివరాలకు 7799045454, 9494060614 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు....

- సర్టిఫికెట్ కోర్సులు, బ్యాంకింగ్, ఫైనాన్స్ సౌకర్యాలు.
- ఏడాదికి ఒకసారి పరిశ్రమల సందర్శన.
- ఇంటర్‌షిప్ అవకాశం
- స్మార్ట్ క్లాస్ రూమ్స్. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు.
- 100 శాతం ఉపాధి అవకాశాలు.
- ప్రతి తరగతికి కేవలం 40 మంది విద్యార్థులు మాత్రమే.
- బ్యాంక్ ఎగ్జామ్స్, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ.
- బస్సు, హాస్టల్ సౌకర్యం.
- 0 శాతం లోన్ స్పెషాలిటీ.
- బెంగుళూరుకు చెందిన జైన్ యూనివర్శిటీ సందర్శనకు అనుమతి.
- కామర్స్ విద్యాబోధనలో విశేష అనుభవం.
- అనుభవజ్ఞులైన అధ్యాపకులు.



మేము పిల్లలం - మాకు స్వేచ్ఛ కావాలి

మీ దు్ఖాన్ని మరిపించేది ఎవరు? మీ అలసటను తీర్చేదెవరు? మీ ఇంటిని నవ్వులతో నింపేదెవరు? మీ నవ్వుని చిరకాలం నిలిపేదెవరు? మేమే కదా మా చిన్నారులమే కదా? అలాంటి చిన్నారులమైన మేము అనేక సమస్యలు ఎదుర్కొంటామని మీకు తెలుసా? మేము ఎదిగేటప్పుడు మాపై ఎన్ని ఆంక్షలు ఉన్నాయో మీకు తెలుసా? "నేనెక్కడ ఆడాలి? నేనెక్కడ గెంతాలి? నేనెక్కడ పాడాలి? మాట్లాడితే అమ్మకు కోపం. నేనెవరితో మాట్లాడాలి? నోరు మెదిపితే నోరు ముయ్యి అంటారు. ఆట్లాడితే నాన్నకు కోపం. కాళ్లు కదిపితే కూర్చోమంటారు. మీరే చెప్పండి. నేనేం చేయాలి?. నేను ఎక్కడికి వెళ్ళాలి?

మేము పిల్లలం కదా, మా ప్రపంచం ఎంతో చిన్నది. మా ఆనందం, మా ఆసక్తి, మా ఆకాంక్షలు ఎంతో చిన్నవి. ఎంత చిన్నదైతేనేం మా ప్రపంచం మాకు ఎంతో అద్భుతమైనది. సంపూర్ణమైంది. ఎంత చిన్నదైతేనేం మా అనుభవాలు మాకు మహత్తరమైనవి. మేము మరువలేనివి.

మీరు (పెద్దలు) మీకు తెలుసో తెలియకో మమ్మల్ని (పిల్లలు) మా ప్రపంచం నుండి దూరం చేస్తూ ఉంటారు. మా లోకాన్ని చులకన చేస్తూ ఉంటారు. మీ పెద్దల ప్రపంచం భవిష్యత్తు మా చిన్న ప్రపంచం మీదే ఆధారపడి ఉంటుందని మీరు మర్చిపోతూ ఉంటారు. మీరు మాతో కలిసిపోయి మాలాగ అనుభూతి పొందండి! అది ఎంత ఆనందంగా ఉంటుందో మీరు గుర్తిస్తే చాలు.!

మా నాన్నను ఓ టీచర్ అడిగారు "మీ పిల్లల కోసం మీరేం చేస్తున్నారు?" అని. "అదేం ప్రశ్న? మా పిల్లల కోసం మేము ఏమి చేయడం లేదు?. మాకు వాళ్ళ కంటే కావాల్సింది ఏముంది? తిండికి లోటు లేదు. మంచి బట్టలు కొంటాము. మంచి బడికి పంపిస్తూ చదివిస్తున్నాము. ఆటలాడిస్తున్నాము. వాళ్ళ భవిష్యత్తు కోసం డబ్బు కూడ బెడుతున్నాము. ఇంతకన్నా ఎక్కువ ఏం చేయాలి?" అని మా నాన్న మాట్లాడాడు.

ఆలోచించండి. ఇంతేనంటారా? ఇంకేం చేయలేరా?. న్యూస్ పేపర్ కాసేపు పక్కన పెట్టి పిల్లల ముద్దు ముద్దు మాటలు వినలేరా? టీవీ సీరియల్ కాసేపు మానేసి పిల్లలతో కూర్చోలేరా? స్నేహితులతో కబుర్లాడే బదులు పిల్లలతో బజారుకో, బ్యాంకుకో మ్యూజియంకో తిప్పొచ్చు కదా. రాత్రిపూట వేరే పనులు మాని పిల్లలకు కథలు, కబుర్లు చెప్పి హాయిగా నిద్రపుచ్చితే ఎంత బాగుంటుంది కదా! మాకు మీరు ఇచ్చే ఆస్తి కంటే మీరు మాతో గడపడమే మాకు చాలా ఇష్టం.

తల్లిదండ్రుల ప్రేమ తక్కువైన పిల్లలు లోకాన్ని ద్వేషించే వాళ్ళుగా మారతారు. సంఘ వ్యతిరేకులుగా, ప్రతి దాంట్లో తప్పులు వెతికేవారుగా తయారవుతారు. తల్లితండ్రుల ప్రేమను అతిగా పొందిన పిల్లలు ఎప్పుడూ అమ్మను అంటిపెట్టుకొని ఉండే వ్యక్తులుగా మారుతారు. పిరికివాళ్ళగా, చేతకాని వాళ్లుగా తయారవుతారు. కాబట్టి మాకు ఎంత ప్రేమ ఇవ్వాలో మీరే, మీ పెద్దలే తెలుసుకోండి..

అవును మేము పిల్లలం మాకు ప్రేమ కావాలి.. మాకు స్వేచ్ఛ కావాలి. స్వేచ్ఛగా చదువుకునే వాతావరణం కావాలి. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు చదివించే జైలు



అక్కరలేదు. స్వేచ్ఛగా ఆడుకునే ఆవరణం కావాలి. ఆట స్థలమే లేని పాఠశాల అక్కరలేదు. స్వేచ్ఛగా పీల్చుకునే గాలి కావాలి. చెట్టుచేమ నిండుగా ఉండే పాఠశాల కావాలి. స్వేచ్ఛగా ఆలోచించుకునే వాతావరణం కావాలి. నిజమైన గురువులు కావాలి. స్వేచ్ఛగా ఎదిగే సమాజం కావాలి.

మేము ద్వేషంతో చూసే వాతావరణంలో పెరిగితే పోట్లాడడం అలవాటు చేసుకుంటాము. గుర్తింపు పొందే వాతావరణంలో పెరిగితే మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకుంటాము. మేము భయంతో పెరిగితే అభద్రతకు లోనవుతాము. విశ్వాసం గల స్థితిలో జీవిస్తే వివేచన నేర్చుకుంటాము. మేము గేళిచేయబడుతూ పెరిగితే సిగ్గుతో కుంచించుకు పోతాము. స్నేహపూరిత వాతావరణంలో పెరిగితే, మేము నివసించే ప్రపంచం గొప్పదనుకుంటాము. అయ్యో పాపం అనే స్థితిలో పెరిగితే మాపై మేము జాలి పడుతూ ఉంటాము.

ప్రేమాభిమానాల మధ్య పెరిగితే పరిపూర్ణ వ్యక్తులుగా ఎదుగుతాము. అలాంటి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పెద్దలుగా మీదే కదా!

మేము అబద్ధాలు చెబుతూ ఉన్నామంటే, మీరంటే మేము భయపడుతున్నాం అన్నమాట. లేకుంటే మిమ్మల్ని అనుకరిస్తున్నామన్న మాట. అబద్ధాలు చెప్పే తల్లిదండ్రులకు అబద్ధాలు చెప్పే పిల్లలే ఉంటారు. మమ్మల్ని మేము రక్షించుకోవడానికి అబద్ధాలు చెప్తాము. మీరు మాకు ఇంట్లో భయాన్ని రద్దు చేయండి. స్వేచ్ఛనివ్వండి.. వాటంతట అవే మాలో అబద్ధాలు తగ్గిపోతాయి.

మీ పెద్దలు, మమ్మల్ని అదరగొడుతూ, బెదరగొడుతూ ఉంటారు. మా మనసులో విషయాలు తెలుసుకోకుండా మమ్మల్ని విమర్శించి చిన్నబుచ్చుతూ ఉంటారు. మా పట్ల సానుభూతి చూపకపోగా, మీకు మాకు మధ్య అపార్థాలు కల్పిస్తారు. దూరం పెంచుతారు. మీరు కొంచెం తీరిక చేసుకుని మా ఆనందంలో పాలుపంచుకోండి. మా పట్ల సానుభూతి చూపిస్తే మా హదయం ఆనందపడుతుంది, మీకు దగ్గరవుతాం. మరింత ఆత్మీయంగా తయారవుతాం.



మీ పెద్దవాళ్ళ కళ్ళు అమతంతో నిండి ఉందో, లేక విషాన్ని కురిపిస్తున్నాయో... మీ మాటలు తేనెలు ఒలుకుతున్నాయోలేక సూది పోటులో... మీ చేతులు మెత్తగా నిమురుతున్నాయో లేక కర్కశంగా పట్టుకున్నాయో.... మీ మనసులో ఇష్టమే ఉందోలేక అయిష్టమే ఉందో.... మాకు ఇట్టే తెలిసిపోతుంది. అవును మాకు అంతా తెలుసు. మా పనులు మమ్మల్ని చేసుకోనివ్వండి. మా రుమాలు మేమే ఉతుక్కోనివ్వండి. గ్లాసులో నీళ్లు పోసుకోనివ్వండి. పూలనుసర్దనివ్వండి. పళ్లెం కడగనివ్వండి. గింజలు చిందనివ్వండి. అన్నం వడ్డించనివ్వండి. మా పద్ధతిలో మమ్మల్ని చేయనివ్వండి. మేము కోరుకున్నట్లు చేయనివ్వండి. అప్పుడే మాకు మేముగా ఎదిగేందుకు అవకాశం దొరుకుతుంది కదా! చదువు మీద ఇష్టం పెంచాల్సిన ఉపాధ్యాయులలో కొంతమంది మమ్మల్ని మానసికంగా కంగదీసి చదువు మీద విరక్తి, భయం కల్పిస్తున్నారు. పరీక్షల చివరి వరకు బట్టీ పట్టి, గుర్తున్నది రాసి, పరీక్ష తర్వాత మర్చిపోవడం జరుగుతుంది. మళ్లీ వాటిల్లో మార్కులు సరిగా రాకపోతే ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు కొట్టడం, మమ్మల్ని ప్రాణం లేని యంత్రాలుగా భావిస్తున్నారు. మాకు పని పెట్టకుండా, కేవలం వినడం ద్వారా మాత్రమే నేర్పించే ప్రయత్నం వల్ల మాలో సజనాత్మకత లోపిస్తోంది. ఆటలు, పాటలు, లలిత కళలు, చదువు ఒక దేశానికి, ఒక జాతికి, ఒక వ్యక్తి జీవితానికి సంబంధించిన అంశంగా కాక అది మార్కెట్లో సరుకుగా మారిపోతుంది. మాకు చదువు తప్ప మరి ఏమీ నేర్పించడం లేదు. మమ్మల్ని విషయాన్ని గుర్తుపెట్టుకునే రోబోలుగా చూస్తున్నారు.

అందుకే "ఖలీల్ జిబ్రాన్" అనే రచయిత మా గురించి ఇలా అంటారు." మీ పిల్లలు మీ సొంతం అనుకునేరు. వాళ్ళొక నిరంతర జీవన స్రవంతికి బిడ్డలు. మీ ద్వారా వాళ్ళకి జన్మ లభించినంత మాత్రాన వాళ్లు మీ నుండే పుట్టినట్లు కాదు. వాళ్లు మీతో ఉన్నంత మాత్రాన వాళ్లు మీ వాళ్ళైనట్టు కాదు. మీరు వాళ్ళకి ప్రేమను పంచివ్వండి. అంతేగాని మీ ఆలోచనల్ని రుద్దకండి.వాళ్ళకి వాళ్ల స్వంత ఆలోచనలు ఉంటాయని మరవకండి.వారి శరీరాలనే మీరు పోషించేది ఆత్మలను కాదని మరవకండి. వాళ్ళ ఆత్మలు రేపటి ప్రపంచం కోసం తపిస్తూ ఉంటాయి. ఆ ప్రపంచాన్ని మీరు చూడలేరు కలనైనా కనలేరు.వాళ్ళలా మీరు ఉండే ప్రయత్నం చేయండి వాళ్లను మీలా మార్చేందుకు మాత్రం పూనుకోకండి. జీవితం వెనక్కి నడవదని గుర్తించండి మీరు విల్లు అయితే మీ పిల్లలు అందులోనుండి దూసుకెళ్లే బాణాలు సుమండీ.!" మేము బాలలం. అమ్మాయిలు, అబ్బాయిలు స్నేహంగా న్యాయబద్ధంగా ఆలోచిస్తాం. కుల మతాల కల్మషానికి దూరంగా ఉంటాం. మమ్మల్ని అలా ఉండనిస్తే చాలు. అందుకే మాకు స్వేచ్ఛ కావాలి. నిజమైన స్వేచ్ఛ కావాలి. మేము పిల్లలం. రేపు పెద్దలం. రేపటి సమాజాన్ని రూపు దిద్దుతాం. భూగోళం మీద ఉన్న ఏ దేశం పిల్లలు అయినా... ఏ భాషలు మాట్లాడినా.. ఏ వేషం వేసుకున్నా... అందరం అందరినీ... ప్రేమిస్తాం.. ప్రేమిస్తాం.

- యం.ఎస్. యుగంధర్ బాబు,జన విజ్ఞాన వేదిక

శతకొట్టిన ఎంజీఎం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదో తరగతి ఫలితాల్లో ఎంజీఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు. కే.చరితాదేవి 582, ఎస్.కే హెమీనా 569, జి.సంధ్య 567, యు.కరిష్మా కుమారి 567, అభిషేక్ రాజ్ 562 మార్కులు సాధించి పట్టణ స్థాయిలో టాపర్లు నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూరి అభినందించారు.



ప్రతిభ చాటిన 'ఎస్ఆర్' విద్యార్థులు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని ఇనుమడింప చేశారని విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి అన్నారు. జి. నిఖిల్ 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారన్నారు. నీలిమ 584, వైష్ణవి 581, జస్మిత 573, 90 మంది విద్యార్థులలో 59 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జి రమేష్, అశోక్ రెడ్డి, ప్రిన్సిపల్ ఉమాదేవి అభినందించారు.



రెడ్ చెర్రీస్ ప్రభంజనం

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): పది ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని రెడ్ చెర్రీస్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ ఎన్.సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. 600 మార్కులకు గాను టి.మోక్షప్రియ 596, ఏ.డోలాశ్రీదుర్గ 594, ఏ.రితన్య, బివి.నిషాంత్ 593 మార్కులు సాధించి పాఠశాల ఖ్యాతిని మరింతగా పెంచారన్నారు. 590 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు, 580కి పైగా 25 మంది, 570కు పైగా 52 మంది విద్యార్థులు మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలను నమోదు చేశారన్నారు. ఈ విజయానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.





'నీట్' పలితాల్లో 'నారాయణ' ప్రభంజనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తాజాగా నీట్ యూజీ ఫలితాలలో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి, ప్రభంజనం సృష్టించారని ఆ విద్యాసంస్థల డిజియం కొండలరావు తెలిపారు. స్థానిక ఎంఆర్ పల్లిలోని నారాయణ విద్యాసంస్థల్లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ నీట్ పరీక్ష ఫలితాలలో తమ విద్యార్థులు విశ్వక్ అగర్వాల్ 114, చప్పిడి జ్ఞానీషా రెడ్డి 582, లోకేశ్వరి 1253, మౌనిక 1393, రామ్ చరణ్ రెడ్డి 1508, కీర్తి 3831, బాలాజీ 4279, ధతి ప్రియ 4597 వంటి టాప్ ర్యాంకులతో పాటు, దాదాపు 50 మందికి పైగా మెడికల్ సీట్లు సాధించబోతున్నారని తెలిపారు.వీరికి ఆయన పుష్పగుచ్ఛం అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంస్థల కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్ వేణుగోపాల్, ప్రిన్సిపల్స్ మణికంఠ, సుధాకర్ నాయుడు, ఎ.జి.యం. చెన్నకేశవరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





'నీట్'లో 'శ్రీ చైతన్య' సంచలనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఎన్‌టీఏ ప్రకటించిన 2025 నీట్ ఫలితాలలో శ్రీ చైతన్య శాఖ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకుని సంచలనం సష్టించారని ఆ విద్యాసంస్థల ఏజీఎం బివి ప్రసాద్ తెలిపారు. స్థానిక గాంధీ రోడ్డులోని ఆ సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారుగా 26 లక్షల మంది పోటీ పడిన నీట్ పరీక్షలో శ్రీ చైతన్య తిరుపతి శాఖకు చెందిన విద్యార్థులు ఓ. అరుష్ లక్ష్మణ్ జాతీయస్థాయిలో 337వ ర్యాంకు, వి.యస్వంత్ -1042, వి.దేవేంద్రన్ -1365, ఎన్.హరిత-2121, వివెల్.హర్షిత-2277, కె.టీనారాణి-2368, జి.గుణభూషణ్ -2460, వై.దీక్షిత-2695, వై.మహతి - 3723, వై.శివకతిక-4126, కె.హర్షిత-4259, కె.కల్పనా - 4824, వంటి టాప్ ర్యాంకులతో పాటుగా , జాతీయస్థాయిలో 10 వేల లోపు ర్యాంకులు 28 మంది, 20 వేల లోపు ర్యాంకులు 46 మంది, వివిధ కేటగిరీల నుండి సుమారుగా 120 మంది వరకు ఎంబీబీఎస్ సీట్లు సాధించగలిగే ర్యాంకులు సాధించారని తెలిపారు. రాయలసీమలోనే మరి ఏ ఇతర విద్యాసంస్థకు సాధ్యం కానటువంటి ఫలితాలతో మరొకసారి శ్రీ చైతన్య అగ్రగామిగా నిలిచిందన్నారు. డైరెక్టర్లు సుష్మశ్రీ, నాగేంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బైపీసీ విభాగపు డీన్ భాస్కర్, డీన్లు కేవెల్ జీ ప్రసాద్ , రామ్మోహన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.



